నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

బుధవారం 22 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 22, 2023 | MEDAK | పేజీలు PAGES : 12

- బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు జోకర్, బ్రోకర్
- ఉప ఎన్నికప్పుడు అనేక హామీలిచ్చిండు..
- ఇప్పుడు మోసం చేసేందుకు మళ్లీ వస్తున్నడు..
- దుబ్బాక తలరాత మార్చే ఎన్నిక ఇది..
- కారు గుర్తుకు గుద్దుడు గుద్దుడే..
- కాంగ్రెస్‌కు కర్ణాటక నుంచి.. బీజేపీకి ఢిల్లీ నుంచి పైసలొస్తున్నయి
- దౌల్తాబాద్‌లో యువగర్జన సభలో మంత్రి కేటీఆర్
- కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి పాల్గొన్న మంత్రి

11



దౌల్తాబాద్ బీఆర్ఎస్ యువగర్జన సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

# ‘భూమాత’తో భూమికి ఎసరు..!




మధ్య పేజీల్లో..

## ‘భూమాత’ వస్తే రైతు బతుకు ఆగమే

- ధరణి ఉంటేనే 15 నిమిషాల్లో దర్జాగా రిజిస్ట్రేషన్
- పట్వారీ వ్యవస్థ వస్తే మళ్లీ లంచాలు, పైరవీలు
- పట్టాదారుల భూములపై కౌలు హక్కులు కల్పించేందుకు కుట్ర
- ధరణి తీసేస్తే ఆగమవుతామని రైతుల ఆవేదన

‘నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైతయ్ అన్నట్లున్నది గీ కాంగ్రెసోళ్లతో దోస్తాని.. ఏమిట్టకేమి లేదు.. అప్పుడే గంతగింత అని దుంకుతున్నరు.. భూమాత అని, 10 హెచ్‌పీ మోటర్లని గాళ్లకిష్టమచ్చినట్లు మాట్లాడుతున్నరు. అటుదిరిగి ఇటుదిరిగి భూమాతకు ఎసరు పెట్టేందుకు మళ్లా కల్లబొల్లి మాటలు జెప్పు మనల్ని మాయజేసేందుకు వస్తున్నరు. గిప్పుడు జాగురత పడకుంటే మళ్లీ మన బతుకులు ఆగమైతయి’.. అని జిల్లాలోని రైతులు ముచ్చటించుకుంటున్నరు. మూడు గంటల కరెంట్ పాత రెవెన్యూ విధానం తెస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారంలో బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతుండడంతో మళ్లీ పాతరోజులు వస్తాయని రైతులోకం ఆందోళన చెందుతున్నది.

– మెదక్ (నమస్తే తెలంగాణ), నవంబర్ 21

# దుబ్బాకలో గులాబీజెండా ఎగరాలి

ప్రభాకరన్నపై కత్తితో దాడి.. మనం ఓటేసి అండగా నిలుద్దాం..

ఈ ఎన్నికలు దుబ్బాకకు ఎంతో కీలకమైనవని, ఈసారి ఇక్కడ తప్పకుండా గులాబీజెండా ఎగరాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలకశాఖల మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. దౌల్తాబాద్‌లో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ యువగర్జన సభలో బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఉప ఎన్నిక సమయంలో మాయమాటలతో ప్రజలను మోసగించిన బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావును, దుబ్బాక ప్రజలు డిపాజిట్ రాకుండా ఇంటికి పంపించాలన్నారు. ఎన్నికల్లో పొరపాటు చేస్తే చీకటి రోజులు తప్పవని హెచ్చరించారు. తెలంగాణపై దండయాత్రకు ఢిల్లీ గద్దలు తరలివస్తున్నాయని , వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రాణాపాయం నుంచి బయటపడ్డ దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

- దుబ్బాక/రాయపోల్, నవంబర్ 21



దౌల్తాబాద్ బీఆర్ఎస్ యువగర్జన సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు

# కాంగ్రెసోళ్లు రైతుల కడుపుకొట్టారు

- రుణమాఫీ, రైతుబంధును అడ్డుకున్నది కాంగ్రెసోళ్లే
- 10 హెచ్‌పీ మోటార్ పెట్టుకోవడం సాధ్యమేనా?
- భూములకు ఎసరు పెట్టేందుకే భూమాత
- ఆడబిడ్డల నీటికష్టాలు తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకం అందని ఇల్లు ఉందా?
- నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

12

కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి రైతుబంధు, పంట రుణమాఫీని అడ్డుకుని రైతుల కడుపు కొట్టారని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి విమర్శించారు. మంగళవారం నర్సాపూర్ మండలంలోని సీతారాంపూర్, రుస్తుంపేట్, ఆవంచ, రాంచంద్రాపూర్, తుల్జారాంపేట్, ఎల్లాపూర్, మాడాపూర్, గూడెంగడ్డ, కాగజ్‌మద్దూర్, నత్నాయిపల్లి, కొండాపూర్ గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవడం సాధ్యపడుతుందా అని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న భూములకు ఎసరు పెట్టేందుకు భూమాతను తీసుకురావాలని ఆలోచన చేస్తున్నారని, రైతులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. – నర్సాపూర్, నవంబర్ 21



రుస్తుంపేట్ గ్రామంలో మాట్లాడుతున్న నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

# కాంగ్రెస్ పాలనంతా కష్టాలమయమే

- 11 సార్లు గెలిచిన కాంగ్రెస్ రైతులకు కష్టాల్ని మిగిల్చింది
- 55 ఏండ్లలో జరగని పనులు తొమ్మిదేండ్లలో చేసి చూపించాం
- రైతుబంధు, రుణమాఫీ ఆపమని కాంగ్రెసోళ్లు ఫిర్యాదు చేశారు..
- బీజేపీ, కాంగ్రెస్‌ల మాటలు నమ్మితే నట్టేట మునుగుతాం
- అసైన్డ్ భూములకు పట్టాలిస్తాం..
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

12



కుర్తివాడ గ్రామంలో మాట్లాడుతున్న మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి